కేంద్ర హోంశాఖ నుంచి అమిత్‌షాను బర్తరఫ్ చేయాలి

- రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు తగవు
- బీఆర్ఎస్వీ జిల్లా నేత కుర్వ పల్లయ్య

అయిజలో విలేకరులతో మాట్లాడుతున్న బీఆర్ఎస్వీ జిల్లా నేత కుర్వ పల్లయ్య

అయిజ, డిసెంబర్ 19 : రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌పై కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా అనుచిత వ్యాఖ్యలు తగవని, కేంద్ర హోంశాఖ మంత్రి పదవి నుంచి పీఎం వెంటనే బర్తరఫ్ చేయాలని బీఆర్ఎస్వీ జిల్లా నేత కుర్వ పల్లయ్య డిమాండ్ చేశారు. గురువారం అయిజ పట్టణంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పల్లయ్య మాట్లాడుతూ దేశంలో అత్యున్నత పార్లమెంట్‌లో అంబేద్కర్‌పై కేంద్ర మంత్రి అమిత్‌షా అనుచిత వ్యాఖ్యలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. దేశంలో మనువాదం పెంచే విధంగా అమిత్‌షా వ్యాఖ్యలు ఉన్నాయన్నారు. గాంధీ, నెహ్రూ తర్వాత ప్రస్తుతం బీజేపీ అంబేద్కర్‌ను అవమానపర్చడం దుర్మార్గంగా ఉందన్నారు. కాంగ్రెస్, బీజేపీలు అంబేద్కర్ పేరును రాజకీయ లబ్ధికోసమే ప్రస్తావిస్తున్నారు తప్పా ఆయన మీద ప్రేమతో గానీ, ఆయన ఆలోచన విధానాన్ని కొనసాగించాలని గానీ ఏమాత్రం లేదన్నారు. కొందరికి అంబేద్కర్ పేరంటే నచ్చకపోవచ్చు కానీ ప్రస్తుతం స్వాతంత్ర్య స్వేచ్ఛా వాయువులు పీలుస్తున్న ప్రతి భారతీయుడు ఆరాధించే వ్యక్తి ఆయనన్నారు. అంబేద్కర్ పేరు పలకడానికి గుండె, పెదవులు కూడా ఎంతో సంతోషిస్తాయని, ఆయనను అగౌరవ పర్చడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. బీజేపీ ప్రభుత్వం వెంటనే అమిత్ షాను కేంద్ర మంత్రి పదవి నుంచి తొలగించడంతోపాటు దేశ ప్రజలకు బహిరంగ క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. సమావేశంలో జోగులాంబ ఆలయ ధర్మ కర్త రమేశ్‌బాబు, బీఆర్ఎస్వీ పట్టణ మాజీ అధ్యక్షుడు కుర్వ వీరేశ్, మాధవ్, మైబు, రంగన్నగౌడ్ పాల్గొన్నారు.

జిల్లా కేంద్రంలోనే కోర్టు ఏర్పాటు చేయాలి

- బీఆర్ఎస్ నాయకుడు బాసు హన్మంతు నాయుడు

కోర్టును జిల్లా కేంద్రంలోనే నిర్మించాలని బార్ అసోసియేషన్‌కు మద్దతుగా నిరసనలో కూర్చున్న బీఆర్ఎస్ నాయకుడు బాసు హన్మంతు నాయుడు

ధరూరు, డిసెంబర్ 19 : జిల్లా కోర్టును ప్రజలకు అందుబాటులో ఉండేలా పీజేపీ క్యాంప్ స్థలంలోనే నిర్మించాలని బీఆర్ఎస్ నాయకుడు బాసు హన్మంతునాయుడు అన్నారు. జిల్లా కోర్టును అనంతపురం గుట్టల్లో నిర్మించాలనే కొంతమంది స్వార్థపరుల ప్రయోజనాలను వ్యతిరేకిస్తూ బార్ అసోసియేషన్ చేపట్టిన నిరసన దీక్షకు ఆయన గురువారం మద్దతు పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ న్యాయవాదులు, కక్షిదారుల సౌకర్యార్థం జిల్లా కేంద్రంలోని పీజేపీ క్యాంప్‌లో నిర్మించాలనే అభిప్రాయం చాలా న్యాయమైనదన్నారు. కొంతమంది పాలకులు, స్వార్థపరులు అక్కడ తమ భూములకు డిమాండ్ పెంచుకోవడానికి, ప్రజల ప్రయోజనాలు పట్టించుకోకుండా అనంతపురం గుట్టలను నిర్మాణానికి ఎంచుకోవడం సమంజసం కాదన్నారు. కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ జిల్లా మాజీ చైర్మన్ పటేల్ విష్ణువర్ధన్‌రెడ్డి, సీనియర్ నాయకులు అంగడి బస్వరాజు, మోనేశ్, జయసింహారెడ్డి, నూర్ పాషా, శ్రీరాములు, గంజిపేటరాజు, ఎస్ రాము నాయుడు, బార్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

సందెరాళ్ల పోటీలు ప్రారంభం

మల్దకల్, డిసెంబర్ 19 : ఆదిశిలా క్షేత్రంలో వెలిసిన స్వయంభూ లక్ష్మీవేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని మల్దకల్ గ్రామ ప్రజల ఆధ్వర్యంలో అంతర్రాష్ట్ర సందెరాళ్ల పోటీలను నిర్వహించారు. ఈ పోటీలను బీఆర్ఎస్ జిల్లా నాయకుడు బాసు హన్మంతు నాయుడు ముఖ్య అతిథిగా హాజరై పోటీలను ప్రారంభించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు అంగడి బస్వరాజు, మోనేశ్, జయసింహారెడ్డి, శేఖర్ నాయుడు, నూరుపాషా, గోవిందు, శ్రీరాములు, కామేష్, కార్యకర్తలు పాల్గొన్నారు.

విజేతలు వీరే..

సందెరాళ్ల పోటీల్లో గెలుపొందిన వారికి నిర్వాహకులు నగదును అందజేశారు. 95 కేజీ విభాగంలో మొదటి విజేతగా సవారి గుడిబల్లూరు (కర్ణాటక) గెలుపొందగా ఇతనికి బీఆర్ఎస్ జిల్లా నాయకుడు బాసు హన్మంతు నాయుడు రూ.12వేలు, 90 కేజీలు విభాగంలో రెండో విజేతగా ప్రతాప్ (కర్ణాటక) నిలవగా ఇతడికి రూ.8 వేలు గంగన్న నగదును అందజేశారు. 80 కేజీ విభాగంలో మూడో విజేతగా నిజాం (కర్ణాటక) మల్లాబాద్ నిలవగా ఈయనకు మాజీ ఎంపీటీసీ జయమ్మ నర్సింహులు రూ.6వేలు నగదును అందజేశాడు. 70 కేజీ విభాగంలో నాలుగో విజేతగా రాజు మేడికొండ నిలవగా ఈయనకు రూ.5వేలు నగదును పెద్దమల్దన్న నగదును అందజేశారు. స్పెషల్‌ప్రైజ్ కింద 94 కేజీలు సందెరాయి ఎత్తిన ఉప్పరి నరేశ్‌కు రూ. 4వేలు చెట్టు కింది గోవిందు అందజేశారు. కార్యక్రమంలో గంగన్న, సిద్ధి నర్సింహులు, తిమ్మప్ప, మల్దన్న, మాజీ ఎంపీటీసీ జయమ్మ నర్సింహులు, చిన్న బుచ్చన్న, తిమ్మన్న, కట్టెల గోవర్ధన్ పాల్గొన్నారు.

ఉద్యాన విద్యార్థుల క్షేత్ర ప్రదర్శన

విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

పెద్దమందడి, డిసెంబర్ 19: మండలంలోని చిన్నమందడి గ్రామంలో గురువారం మోజర్ల ఉద్యాన కళాశాల థర్డ్ ఇయర్ విద్యార్థులు అసిస్టెంట్ ప్రొఫెసర్ భాస్కర్ ఆధ్వర్యంలో కూరగాయల తోటల్లో క్షేత్ర స్థాయి సందర్శన చేపట్టారు. విద్యార్థులు టమాట, వంకాయ, మిరప, బీర తోటల్లో పుష్ప విన్యాసాలు, ఫలదీకరణ, వాటిలో వచ్చే తెగుళ్లు, కీటకాల గురించి క్షేత్రస్థాయిలో తెలుసుకున్నట్లు ప్రొఫెసర్ భాస్కర్ తెలిపారు.

కార్యక్రమంలో కళాశాల ప్రొఫెసర్లు విద్య, రవళి, మధు, ఏఈవో అంజనేయులు, ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీనివాసులు, మాజీ ఉప సర్పంచ్, రైతులు చంద్రశేఖర్, వెంకటన్న తదితరులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED
★హరి డే కేర్ ఆసుపత్రిలో పని చేయుటకు నర్సింగ్ స్టాఫ్ కావలెను. సంప్రదించవలసిన సెల్ నెం.8328035779.
NT- MBNR

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777748

ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్రైయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

వ్యవసాయాన్ని ఆగమాగం చేస్తున్న కాంగ్రెస్

- బీఆర్ఎస్ నాయకులు

వనపర్తి, డిసెంబర్ 19 (నమస్తే తెలంగాణ): పదేళ్ల కేసీఆర్ పాలనలో వ్యవసాయం గాడిలో పడిందని, నేడు కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవసాయాన్ని గందరగోళంలో పడవేస్తుందని మాజీ మార్కెట్ వైర్మన్లు లక్ష్మారెడ్డి, రమేశ్‌గౌడ్, మాజీ ఎంపీపీ కృష్ణానాయక్, గ్రంథాలయ సంస్థ జిల్లా మాజీ అధ్యక్షుడు లక్ష్మయ్య, గొర్రెల కాపరుల సంఘం జిల్లా అధ్యక్షుడు కురుమూర్తి యాదవ్ విమర్శించారు. గురువారం బీఆర్ఎస్ నాయకులు రుణమాఫీ, రైతు భరోసాలపై విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మోసపూరిత వాగ్దానాలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ఏడాది గడిచినా అదే మోసాలతోనే పబ్బం గడుపుతుందన్నారు. కేసీఆర్ కంటే బాగా చేస్తామని అధికారం చేపట్టి ఒక్క పథకాన్ని కూడా అమలు చేయడం లేదన్నారు. రుణమాఫీ అంతా గందరగోళంగా ఉందని, అధికారులు చెప్పిన ప్రకారం ఒక్క వనపర్తి నియోజకవర్గంలోనే 15,195మందికి మాఫీ కావాల్సి ఉందన్నారు. సమాచార హక్కు చట్టం ద్వారా తీసుకున్న వివరాల మేరకే తాము వెల్లడిస్తున్నామన్నారు. ఎమ్మెల్యే కేవలం 800 మందికి మాత్రమే రుణమాఫీ రాలేదని రెండు నెలల కిందట చెప్పారని గుర్తు చేశారు. దేవుళ్లపై ఒట్టు పెట్టి పూర్తిగా రుణమాఫీ చేశామని స్వయంగా సీఎం చెప్పినా ఇప్పటి వరకు డబ్బులు రాలేదన్నారు. సంబురాల పేరుతో నిర్వహించిన సభలో ప్రకటించిన నాలుగో విడుత మాఫీ నుంచి ఒక్క రైతు అకౌంట్‌లో డబ్బులు జమ కాలేదన్నారు. రైతు భరోసాను ఏడాది గడిచినా అమలు చేయలేదని, చేసే పనులకు.. చెప్పే వాటికి పొంతన లేదని విమర్శించారు. చివరకు పండిన పంటను కూడా దళారులకు అమ్ముకునేలా కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరించిందన్నారు. మద్దతు ధర కంటే ప్రైవేట్ వ్యాపారులకు తక్కువ అమ్ముకుని డబ్బులు రాక రైతాంగం తీవ్రంగా నష్టపోతుందన్నారు. ఇలా అన్ని రంగాల్లో రైతులను నిండా ముంచిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు సంబురాలు నిర్వహించిందో వ్యవసాయం చేస్తున్న వారికి అర్థం కావడం లేదన్నారు. పండుగలా ఉన్న వ్యవసాయాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం మళ్లీ చీకటి రోజుల్లోకి నెడుతుందని, కాంగ్రెస్ చేస్తున్న రైతు వ్యతిరేక తప్పుడు విధానాలపై బీఆర్ఎస్ ప్రశ్నిస్తూనే ఉంటుందని, ప్రభుత్వంలో మార్పురాకుంటే ప్రజా ఉద్యమం మొదలవుతుందని బీఆర్ఎస్ నాయకులు హెచ్చరించారు. ప్రస్తుత యాసంగి సీజన్‌లో నీళ్లు ఎంత వరకు ఇస్తారన్న దానిపై సందిగ్ధంలో రైతులను ఉంచారని, స్పష్టత ఇచ్చి రైతాంగాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు మాణిక్యం, రఘువర్ధన్‌రెడ్డి, శేఖర్ నాయక్, నాగన్న యాదవ్, మాధవరెడ్డి, జాత్రు నాయక్, నర్సింహ, మహేశ్వర్ రెడ్డి, గోపీ నాయక్ పాల్గొన్నారు.

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

పెండింగ్ నిర్మాణాలను వేగంగా పూర్తిచేయాలి

- కలెక్టర్ సంతోష్

అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్

గద్వాల, డిసెంబర్ 19 : జిల్లాలో చేపట్టిన నిర్మాణ పనులన్నింటినీ వేగవంతంగా పూర్తిచేయాలని కలెక్టర్ సంతోష్ ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లో ఆర్‌అండ్‌బీ, పంచాయతీ రాజ్ శాఖల ఈఈలు, డీఈలతో టీఎస్ఎంఐడీసీ, ఇతర అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రస్తుతం జిల్లా నడుస్తున్న పనుల పురోగతికి సంబంధించి వివరాలను ఆయా శాఖల ఇంజినీరింగ్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. పెండింగ్ పనులను వెంటనే పూర్తి చేయాలని సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా కేజీబీవీ రాజోళి, బాలసదన్ పూర్తి చేసి నెలవారీ పురోగతి నివేదికలు అందజేయాలని ఆదేశించారు. టీఎస్ఎంఐడీసీ అధికారులు మెడికల్, నర్సింగ్, కళాశాలలు, క్రిటికల్ కేర్, సబ్‌సెంటర్ల అసంపూర్తి పనులు వీలైనంత త్వరగా పూర్తి చేయాలన్నారు. రోడ్ల విస్తరణ పనులు, బీటీ రోడ్ల కనెక్టివిటీ, సీసీరోడ్లు, భవన నిర్మాణ పనులు పూర్తి చేయాలని ఆర్‌అండ్‌బీ అధికారులకు ఆదేశించారు. గ్రామాల్లో పెండింగ్ పనులు పర్యవేక్షించి పూర్తి చేయాలన్నారు. అన్ని శాఖలు తమ పరిధిలో ఉన్న పెండింగ్ పనులు వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. ప్రస్తుతం పూర్తి చేసిన పనులు క్షేత్రస్థాయిలో పరిశీలిస్తానని పూర్తి వివరాలతో సిద్ధంగా ఉండాలని అధికారులకు ఆదేశించారు. సమావేశంలో అధికారులు కాంతమ్మ, శ్రీనివాసులు, దామోదర్‌రావు, ప్రగతి ఇతర ఇంజినీరింగ్ శాఖ అధికారులు పాల్గొన్నారు.

అధికారులు సమన్వయంతో పనిచేయాలి

గద్వాల, డిసెంబర్ 19 : గట్టు మండలంలో విద్య, వైద్య, ఆరోగ్యం, వ్యవసాయ రంగాల్లో అభివృద్ధి పరిచేందుకు సంబంధితశాఖ అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ సంతోష్ ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లో గట్టు అభివృద్ధి కోసం అస్పిరేషనల్ బ్లాక్ పథకం కింద 39సూచికలు సంపూర్ణ అభ్యనాథ్ ప్రోగ్రాం కింద ఉన్న 6సూచికలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గట్టు మండలంలో అభివృద్ధి లక్ష్యాలను చేరుకోవడంలో కొన్ని విభాగాలు వెనుకబడి ఉన్నాయన్నారు. తక్షణమే వాటి పూర్తికి అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. త్వరలో కేంద్రహోం సహాయశాఖ మంత్రి బండి సంజయ్‌కుమార్ జిల్లాను సందర్శించనున్న సందర్భంగా అన్ని శాఖల అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలన్నారు. కార్యక్రమానికి సంబంధించి శాఖల ప్రగతిని ప్రదర్శించే విధంగా స్టాల్స్ ఏర్పాటు చేయాలన్నారు. ఏ శాఖ అధికారుల నుంచి సమాచార లోపం ఉండకూడదన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్ నర్సింగరావు సంబంధిత శాఖ జిల్లా అధికారులు పాల్గొన్నారు.

అప్పుల బాధతో యువకుడి ఆత్మహత్య

మానవపాడు/ రాజోళి, డిసెంబర్ 19: ఉపాధి కోసం ఏర్పాటు చేసుకున్న బట్టల దుకాణం నడవక అప్పుల పాలైయవకుడు ఆత్మహత్య చేసుకున్న ఘటన గురువారం చోటు చేసుకున్నది. హెడ్‌కానిస్టేబుల్ వెంకటేశ్వర్లు కథనం ప్రకారం.. రాజోళి మండలంలోని నసనూరుకు చెందిన బాబు (23) అయిజలో రెడీమేడ్ షోరూం నిర్వహిస్తున్నాడు. కొంత కాలంగా దుకాణం నడవక చేసిన అప్పులు తీరేమార్గం లేక బుధవారం రాత్రి మండలంలోని జాతీయ రహదారి పక్కన బోరవెల్లి స్టేజీ సమీపంలో చెట్టుకు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం అనంతరం కేసు నమోదు చేసినట్లు హెడ్‌కానిస్టేబుల్ వెంకటేశ్వర్లు తెలిపారు.

శ్రమించినా దక్కని ప్రాణం

మానవపాడు, డిసెంబర్19 : గుండెపోటు వచ్చిన యువకుడిని కాపాడేందుకు శ్రమించినా యువకుడి ప్రాణం మాత్రం దక్కలేదు. వివరాల్లోకి వెళితే మండల కేంద్రానికి చెందిన శివరాజు(35)కు బుధవారం రాత్రి నుంచి గుండె నొప్పి రావడంతో ఆర్ఎంపీ దగ్గరకు వెళ్లి ప్రథమ చికిత్స చేయించుకున్నాడు. గురువారం ఉదయం మరోసారి గుండెనొప్పి రావడంతో మరోసారి ఆర్ఎంపీని సంప్రదించాడు. కర్నూల్‌కు వెళ్లి చికిత్స చేయించుకోవాలని ఆర్ఎంపీ సూచించాడు. ఇంటికి వచ్చిన శివరాజుకు మరోసారి గుండెనొప్పి వచ్చి అక్కడికక్కడే కూలిపోయాడు. గమనించిన కుటుంబీకులు ఆరోగ్య కేంద్రానికి తీసుకొచ్చారు. ఆరోగ్య కేంద్రంలో సిబ్బంది 20 నిమిషాలపాటు సీపీఆర్‌తోపాటు ఆక్సిజన్ పెట్టినప్పటికీ ఫలితం లేకపోయింది. చనిపోయాడని నిర్ధారించుకున్న కుటుంబీకులు భౌతిక కాయాన్ని ఇంటికి తరలించారు. చనిపోయిన వ్యక్తికి భార్య కుమారుడు, కుమార్తె ఉన్నట్లు తెలిపారు.

మెనూ ప్రకారం భోజనం అందించాలి

ఖిల్లాఘణపురం, డిసెంబర్ 19 : విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలని జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి మహానంది అన్నారు. మండలకేంద్రంలోని కేజీబీవీ ఇంగ్లీష్, తెలుగు మీడియం, బాలికల ఉన్నత పాఠశాలను ఎంఈవో జయశంకర్‌తో కలిసి గురువారం తనిఖీ చేశారు. ముందుగా మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు.

సెల్ ఫోన్ అప్పగింత

గోపాల్‌పేట, డిసెంబర్ 19 : మండలకేంద్రానికి చెందిన బత్తుల చెన్నకేశవులు గతేడాది ఏప్రిల్ 1న స్థానిక కోదండ రామస్వామి జాతరలో తన సెల్‌ఫోన్ పోగొట్టుకొని స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసిన పోలీసులు సీఈఐఆర్ పరిజ్ఞానంతో సెల్‌ఫోన్‌ను గుర్తించి, రికవరీ చేసి గురువారం పోలీస్‌స్టేషన్‌లో బాధితుడికి అందజేసినట్లు ఎస్సై నరేశ్ కుమార్ తెలిపారు.

'ఆశ' జీతాలను పెంచాలి

కొత్తకోట, డిసెంబర్19: ఆశ కార్యకర్తలకు ఎన్నికల ముందు రూ.18వేల జీతం ఇస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే దానిని అమలు చేయాలని ఆశవర్కర్స్ యూనియన్ జిల్లా కోశాధికారిణి భాగ్య డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలోని పీహెచ్‌సీలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఆశలకు ఇప్పటికే పని భారం అధికమైందని, వేతనాలు మాత్రం చాలా తక్కువగా ఇస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆశల సమస్యలు పరిష్కారం చేయాలని కోరుతూ బస్సుయాత్ర కొనసాగుతుందని ఈనెల 23న వనపర్తి జిల్లా కేంద్రానికి చేరుకుంటుందని ఆమె తెలిపారు. ప్రభుత్వం ఈ సమస్యలను పరిష్కరించి కనీస వేతనం రూ.26 వేలకు పెంచాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఆశ కార్యకర్తలు సంతోష, పుష్ప, వరలక్ష్మి, పావని, భాగ్యలక్ష్మి, గీత, చిన్నమ్మ తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఆశ కార్యకర్తలు

సమగ్ర శిక్షా ఉద్యోగుల వినూత్న నిరసన

టీ కప్ ఆకారంలో కూర్చొని నిరసన తెలుపుతున్న సమగ్ర శిక్షా ఉద్యోగులు

వనపర్తి టౌన్, డిసెంబర్ 19 : జిల్లాకేంద్రంలో కలెక్టరేట్ ఎదురుగా నిర్వహిస్తున్న సమగ్ర శిక్షా ఉద్యోగుల నిరసన పదో రోజు గురువారం కొనసాగింది. సమగ్ర శిక్షా ఉద్యోగులు వినూత్నంగా నోటికి గుడ్డలు కట్టుకొని, టీ కప్ ఆకారంలో కూర్చొని వినూత్న నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సమగ్ర శిక్షా ఉద్యోగుల సంఘం నేతలు మాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డి ప్రతిపక్ష హోదాలో ఉన్నప్పుడు హనుమకొండలో మాట్లాడుతూ అనుకుంటే చాయి తాగినంత సమయంలో సమగ్ర శిక్షా ఉద్యోగులకు వందరోజుల్లో రెగ్యులరైజ్ చేయొచ్చు, మీ సమస్యలు పరిష్కరం చవచ్చని తెలిపారు. కానీ అధికారంలోకి వచ్చి 12నెలలు అయినా హామీ అమలు చేయనందున నోటికి గుడ్డలు కట్టుకొని వినూత్నంగా నిరసన చేపట్టినట్లు తెలిపారు. వెంటనే ప్రభుత్వం దిగివచ్చి సమగ్ర శిక్షా ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సమగ్ర శిక్షా ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్, కార్యదర్శి ఎండీ వాహిద్, గౌరవ అధ్యక్షుడు శ్రీధర్‌రెడ్డి, కేజీబీవీ ఉద్యోగుల సంఘం నాయకులు శ్రీనాథ్ ఉన్నారు.

పదో రోజుకు చేరిన నిరసన

గద్వాలటౌన్, డిసెంబర్ 19 : జిల్లా కేంద్రంలోని స్మృతి వనం వద్ద ఎస్ఎస్ఏ ఉద్యోగులు చేపట్టిన సమ్మె గురువారం నాటికి పదో రోజుకు చేరుకున్నది. సమ్మెలో భాగంగా ఉద్యోగులు కొవ్వొత్తుల ప్రదర్శనతో నిరసన తెలిపారు. సమ్మెకు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యోగుల డిమాండ్లు పరిష్కారం అయ్యేవరకు మద్దతు ఉంటుందన్నారు. కార్యక్రమంలో ఉసేనప్ప, గోపాల్, రామాంజనేయులు, శ్రీధర్, ఎంఏ సమీ, ప్రణీత, మురళి, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

బాగా చదివి మంచి ఫలితాలు సాధించాలి

- అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్

విద్యార్థులతో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్

వనపర్తి టౌన్, డిసెంబర్ 19 : రానున్న బోర్డు పరీక్షలను దృష్టిలో ఉంచుకొని పదో తరగతి, ఇంటర్ విద్యార్థులు బాగా చదివి మంచి ఫలితాలు సాధించాలని అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ అన్నారు. జిల్లా కేంద్రంలోని మర్రికుంటలో ఉన్న తెలంగాణ గిరిజన సంక్షేమ బాలికల పాఠశాల, కళాశాలను గురువారం తనిఖీ చేశారు. త్వరలో ఇక్కడ విద్యార్థులకు కోడింగ్ పాఠశాల పేరుతో ఆన్‌లైన్ ద్వారా పైతాన్ కోడింగ్ క్లాసులు ఏర్పాటు చేయనున్న నేపథ్యంలో వసతులపై ఆయన ఆరా తీశారు. అనంతరం పాఠశాలలోని కిచెన్, వంట సామగ్రి భద్రపరిచే గదులను తనిఖీ చేశారు. వంట సామగ్రి స్టాక్‌కు సంబంధించిన రిజిస్టరును చెక్ చేశారు. స్టాక్ వచ్చినప్పుడు మెస్ కమిటీ విద్యార్థులు సంతకం చేస్తున్నారా అని ప్రశ్నించారు. స్టాక్ వచ్చినప్పుడు విద్యార్థుల సమక్షంలో దించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా గిరిజన సంక్షేమ అధికారి బీరం సుబ్బారెడ్డి, ప్రిన్సిపాల్ సరస్వతి ఉన్నారు.

రుణాల లక్ష్యాలను సకాలంలో సాధించాలి

వనపర్తి టౌన్, డిసెంబర్ 19 : స్వయం సహాయక మహిళా బృందాలకు సెర్ప్ ద్వారా అమలవుతున్న బ్యాంకు రుణాల లక్ష్యాలను సకాలంలో సాధించాలని అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లో మహిళా సంఘాలకు బ్యాంకు రుణాల లక్ష్యాల విషయమై ఏపీఎంలు సీసీలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ డిసెంబర్ 31 లోపు 90 శాతం రుణ లక్ష్యాలను సాధించాలని ఆదేశించారు. అదేవిధంగా మహిళా సంఘాల్లో లేని వారిని గుర్తించి వారితో కొత్తగా స్వయం సహాయక బృందాలను ఏర్పాటు చేయాలని సూచించారు. రుణ లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయని పాన్‌గల్ మండల ఏపీఎంను సస్పెండ్ చేయాలని, గోపాల్‌పేట మండలం ఏపీఎంకు షోకాజ్ నోటీసులు జారీ చేయాలని ఆదేశించారు. రుణాల మంజూరీ విషయంలో బ్యాంకుల నుంచి ఏమైనా సమస్యలు ఉంటే పరిష్కరించాలని ఎల్డీఎంకు సూచించారు. సమావేశంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఉమాదేవి, లీడ్ బ్యాంకు మేనేజర్ కౌశల్ కిశోర్ పాండే, గ్రామీణాభివృద్ధి శాఖ అధికారులు, ఏపీఎంలు, సీసీలు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలను తనిఖీ చేసిన జడ్జి

గద్వాల అర్బన్, డిసెంబర్ 19 : పట్టణంలోని బుర్ధపేట కాలనీలో ఉండే ప్రభుత్వ ఉన్నత పాఠశాలను జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి గంట కవితాదేవి గురువారం తనిఖీ చేశారు. ముందుగా మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. బాలికలకు మరుగుదొడ్లు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, పాఠశాలకు ఆనుకుని విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ప్రమాదకరంగ ఉందని కాలనీవాసులు జడ్జికి తెలిపారు. ఈ సంతర్భంగా ఆమె సమస్యకు పరిష్కారానికి ఆదేశాలు ఇస్తామని, ఇంకా ఏమైనా సమస్యలుంటే జిల్లా న్యాయసేవాధికార సంస్థలో తెలియజేయాలని సూచించారు.

22మంది విద్యార్థులు ఎంపిక

అయిజ, డిసెంబర్ 19 : జిల్లా కేంద్రంలో జరిగిన జిల్లా స్థాయి సీఎం కప్ క్రీడల్లో అయిజ మండలానికి చెందిన 22 మంది విద్యార్థులు రాష్ట్రస్థాయి సీఎం కప్ పోటీలకు ఎంపికైనట్లు ఎంఈవో రాములు తెలిపారు. గురువారం పట్టణంలోని జెడ్పీహెచ్ఎస్‌లో రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులకు ఎంఈవో సర్టిఫికెట్లను ప్రదానం చేసి అభినందించారు. 22మంది విద్యార్థులు కబడ్డీ, ఖోఖో పోటీల్లో బాలబాలికలు ఆటతీరుతో ఆకట్టుకొని రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారని పేర్కొన్నారు.

నాణ్యమైన భోజనం అందేలా చూడాలి

రాజోళి, డిసెంబర్ 19 : అమ్మ ఆదర్శ కమిటీలు నిత్యం పాఠశాలను పరిశీలిస్తూ విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించేలా చూడాలని ఎంఈవో భగీరథరెడ్డి అన్నారు. గురువారం మండలకేంద్రంలో ఎంవీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అమ్మ ఆదర్శ కమిటీలతో సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో సెక్టోరియల్ అధికారి శాంతిరాజు ఎంవీ ఫౌండేషన్ సభ్యులు హనిమిరెడ్డి, టీఏఎస్ఎస్ మెంబర్ రజిత, ఏఏపీ చైర్మన్లు బుజ్జమ్మ, మానస, మార్తమ్మ, బుచ్చమ్మ, సీసీ దేవదాసు, మద్దిలేటి పాల్గొన్నారు.

క్రమ శిక్షణతో మెలగాలి

గోపాల్‌పేట, డిసెంబర్ 19 : విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ, క్రమ శిక్షణతో మెలగాలని ఎస్సై నరేశ్‌కుమార్ అన్నారు. మండలకేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఎస్సీ, బీసీ బాలుర హాస్టల్ విద్యార్థులతో గురువారం ఆయన సమావేశమై మాట్లాడారు. విద్యార్థులు చదువుతో పాటు ఆటల్లో రాణించాలన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రమాకాంత్, వార్డెన్ జైపాల్‌రెడ్డి, రమేశ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నిషేధిత జాబితాలో ఉన్న సర్వే నెంబర్లు రిజిస్ట్రేషన్ చేయలేదు

- ఇన్‌చార్జి రి